**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు**

**ది.04-05-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/894- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన జంక్షన్లలో పోలీసు కమీషనరు గారి కోరికపై ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు బ్లింకర్లు ఏర్పాటు చేయుటకు అంచనాలు రూ.49,01,000/-లకు తయారు చేయటమైనది.

1) ప్రకాశం బ్యారేజి వద్ద
2) పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద
3) కుమ్మరిపాలెం సెంటర్
4) సితార సెంటర్
5) పోలీస్ కంట్రోల్ రూమ్ జంక్షన్
6) రాఘవయ్య పార్కు జంక్షన్
7) విజయ టాకీస్ జంక్షన్
8) సిద్ధార్థ అకాడమి వద్ద
9) అలంకార్ సెంటర్
10) రామవరప్పాడు రింగ్ జంక్షన్
11) ప్రకాశం విగ్రహం వద్ద

S.C. తీర్మానము నెం.2/833, తేది: 24-04-2012 ప్రకారము పై ప్రదేశములలోని ట్రాఫిక్ సిగ్నల్ మరియు బ్లింకర్లను చీఫ్ ఇంజనీరు గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-V గారు తదితరులు ది.26-04-2012వ తేదీన తనిఖీ చేయటమైనది మరియు చర్చించిన పిదప BRTS రోడ్డులో గల ప్రదేశములతోపాటు ప్రకాశం బ్యారేజి వద్ద గల అంచనాలను తొలగించి మిగిలిన 6 కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్ (Solar Power) తో ఏర్పాటు చేయుటకు రూ.29,00,000/-ల విలువల అంచనాలు తయారుచేసి ఆమోదము కొరకు సమర్పించటమైనది. (ఆర్.సి.ఇ3-154131 / 2011)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది: 10-05-2012

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.04-05-2012న జరిగిన స్థాయీ సంఘ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

ది.04-05-2012న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానము

1/894 ప్రతిపాదన నెం.2/833 నందు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల జంక్షన్స్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు బ్లింకర్లను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించిన అంచనాలలో BRTS రోడ్డులో గల ప్రదేశములతోపాటు ప్రకాశం బ్యారేజి వద్ద గల అంచనాలను కూడా తొలగించి మిగిలిన 1) పొట్టి శ్రీరాములు గారి విగ్రహం వద్ద, 2) కుమ్మరిపాలెం సెంటర్, 3) సితార సెంటర్, 4) విజయ టాకీస్ జంక్షన్, 5) సిద్దార్థ అకాడమీ వద్ద, 6) అలంకార్ సెంటర్ వద్ద గల ప్రదేశములలో షుమారు రూ.29 లక్షలతో అంచనాలు తయారుచేసి సోలార్ పవర్‌తో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఆమోదము కొరకు తదుపరి స్థాయీ సంఘ సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది.

సం./- బి.వి.ఎస్.నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.